

అన్న క్యాంటీన్‌లో పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో సూచించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ క్యాంటీన్ నిర్వాహకులను ఆదేశించారు. డైకస్ రోడ్డు వెంగళరావు నగర్ అన్న క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యత, ప్రమాణాలను పరిశీలించారు. కమిషనర్ స్వయంగా క్యాంటీన్లో ఆహారాన్ని స్వీకరించి నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతూ క్యాంటీన్లో అందుతున్న సౌకర్యాలు, నిర్వాహకుల ప్రవర్తన గురించి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.

విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ

తహశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-దగదర్తి

మండల పరిధిలోని దామవరంలో ఏర్పడుతున్న విమానాశ్రయం భూముల పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించి విచ్చలవిడిగా విక్రయాలు జరుపుతున్నారు. అక్కడే ఉన్న స్థానికులకు రిజిస్ట్రేషన్ జరుగు తుందంటూ తమ దగ్గర పట్టాలు ఉన్నాయంటూ మాయ చేసి అమాయకులకు అంట గడుతున్నారు. అంకణం రూ.8వేల నుంచి రూ.15 వేల వరకు అమ్మకాలు జరుపుతూ అక్రమార్కులు లక్షలు గడిస్తున్నారు. ఇటీవల అక్రమాల వ్యవహారం బయటపడడంతో కొనుగోలుదారులు సదరు ప్లాట్లు తమకు వద్దు డబ్బు కట్టడంటూ ఒత్తిడి చేయడంతో ఈ వ్యవహారం బయటకు వచ్చింది. బాధితులు రెవెన్యూ అధికారులు కథనం మేరకు..

జాతీయ రహదారి పక్కనే ఉన్న కేకేగుంట పంచాయతీ మజార సున్నంబట్టి గ్రామంలోని నివాస గృహాల పక్కనే సర్వే నెంబర్ 319 -1, 2 ప్రభుత్వ రికార్డులలో అటవీ పోరంబోకుగా నమోదై ఉన్న అత్యంత విలువైన సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి అంగబలం రాజకీయ బలం కలిగిన వ్యక్తులు తమ ఇష్టారాజ్యంగా ఆక్రమించారు. ప్రతిపాదిత విమానాశ్రయం, పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందు తున్న ఈ ప్రాంతంలో భూముల. విలువ అధికంగా పెరగడంతో ఈ భూమిపై రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగిస్తారన్న ఆలోచనతో ఆక్రమణదారులు అమాయకులను ఎంచుకొని తాము రాసిచ్చే అగ్రిమెంట్లలో సర్వే నెంబర్లను సైతం చూపకుండా ఎకరా రూ.8 వేల నుండి రూ.15 వేల వరకు అమాయకులకు అంటగడుతున్నారు. ఈ విషయమై బాధితులు అమ్మకం దారులను ప్రశ్నించగా తాము డబ్బులు వెనక్కి ఇవ్వమని బెదిరించడంతో బాధితులు పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంలో స్పందించిన కలెక్టర్ పరిశీలించి న్యాయం చేయమని పోలీసులకు సిఫార్సు చేయగా కుట్రకోణం బయటకు వచ్చింది. తాజాగా మంగళవారం మరికొంతమంది బాధితులు తహశీల్దార్ పి.కృష్ణకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సదర విషయమై సిఐ వద్ద నుండి తమకు భూమి విషయం వివరణ ఇవ్వమని అడిగి ఉన్నారని, వీలైనంత త్వరగా నివేదికను సిఐకు సమర్పిస్తామన్నారు. ఈ విషయమై తహశీల్దార్ పి.కృష్ణ వివరణ కోరగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని క్రిమినల్ కేసులో నమోదుకు ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించారు. త్వరలో కేకే గుంట సర్వేనెంబర్ 319లో సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను ఆక్రమించి ఉంటే స్వాధీనం చేసుకుని ప్రజా ఉపయోగ, ప్రభుత్వ కార్యకలాపాలకు వినియో గిస్తామన్నారు. ఈ విషయంలో ఆక్రమణదారులు ఎంతటి వారైనా ఉపేక్షించబోమన్నారు.

తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

13న లోక్ అదాలత్

ప్రజాశక్తి-కందుకూరు

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఢిల్లీ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ పిలుపు మేరకు ఈనెల 13 తేదీ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ తెలిపారు. కందుకూరు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సివిల్, క్రిమినల్, మోటార్ వాహనాలు, భరణము, మొదలగు రాజీ పడదగిన అన్ని కేసులను రాజీ చేసుకొనవచ్చునని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యా రంగ సమస్యల పరిష్కారం కోరుతూ ..

6న 'చలో విజయవాడ' : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు రూ.6వేల 400 కోట్లు నిధులు వెంటనే విడుదల చేయాలని, విద్యారంగంలో నెలకొని ఉన్న పలు సమస్యలు పరిష్కారానికి ఈ నెల 6వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ జిలా కార్యదర్శి వెన్ను నరేంద్ర పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంపుదల చేయాలని, ప్రతి నెలా రూ. 3 వేలు అందజేయాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు పై ఎస్ఎఫ్ఐ ఇప్పటికే దశల వారి పోరాటాలు నిర్వహించిందన్నారు. విద్యారంగంలో ఉన్న పలు సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఇప్పటికే పలు మార్లు అధికారులకు, ప్రభుత్వ ప్రతినిధులకు వినతి పత్రాలు అందజ ేశామన్నారు. విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా కూటమి ప్రభుత్వం నిమ్మకి నిరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతులు నొక్కేసే విధంగా విద్యార్థి సంఘాలను విద్యాసంస్థల్లోకి నిషేధిస్తూ ఇచ్చినటువంటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.విక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు జి.విష్ణు , జీవన్, దావూద్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రౌడీషీటర్‌పై పీడీ యాక్ట్ :ఎస్‌పి

ప్రజాశక్తి -నెల్లూరు : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని, ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో రౌడీషీటర్ షేక్.తన్వీర్ పై పిడి యాక్ట్ ప్రయోగిస్తున్నట్లు ఎస్ పి జి. కృష్ణకాంత్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

షేక్ తన్వీర్(27) ప్రస్తుతం జగన్న కాలనీ, వేంకటేశ్వం ొపురంలో ఉంటున్నాడు. గతంలో చంద్రబాబు నగర్, వేదాయపాలెం ప్రాంతంలో ఉండే వాడు. అతనిపై వేదాయపాలెం పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ ఉంది. ఒక హత్యాయత్నం కేసు, 3-దోపిడీ, 1-దొంగతనం కేసు మొత్తంగా అతనిపై 11 నేరాల్లో నిందితుడుగా ఉన్నాడు. జిల్లాను ప్రశాంతమైన జిల్లాగా ఉంచడమే తమ ధ్యేయ మన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నేర స్వభావాన్ని కొనసాగిస్తూ పదే పదే నేరాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పీడి యాక్ట్ అమలు చేస్తే జైలు జీవితం గడపాల్సి వస్తుందన్నారు. అవసరమైతే జిల్లా బహిష్కరణ విధించడానికి కూడా వెనుకాడబోమన్నారు. ప్రతి నేరస్థుడిపై పటిష్ఠ నిఘా నిరంతరం ఉంటుందన్నారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేర ప్రవర్తనను మానుకోకపోతే తీవ్ర పరిణామాలను ఎదర్కోవాల్సి వస్తుందని రౌడీషీటర్లను ఎస్పి కృష్ణకాంత్ హెచ్చరించారు.

పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా 17 వ డివిజన్ పార్థసారధి నగర్ ప్రాంతంలో నగర కమిషనర్ నందన్ పర్యటించారు. డివిజన్ పరిధిలో తాగునీటి సరఫరా సమస్యను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా, స్పందించిన కమిషనర్ ఇంజ నీరింగ్ విభాగం అధి .కారులతో చర్చించారు. డివి జన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా వెంటనే ప్రణాళికలను రూపొందించి పనులను ప్రారంభించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

వార్డుల్లో పర్యటిస్తున్న కమిషనర్

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

పట్టణంలోని టోల్ ప్లాజా సమీపంలో అక్రమ రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మినీ వాహనాన్ని సోమవారం రాత్రి స్థానిక ఎస్ఐ సంతోష్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డిటి తనిఖీలో భాగంగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహనం ఆత్మకూరు నుండి నెల్లూరుకు వెళ్తుండగా పట్టుకోవడం జరిగింది. వాహనంలో సుమారు రెండున్నర టన్నులు రేషన్ బియ్యం ఉన్నాయని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

ఘనంగా కొలుపులు

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో చిత్తూరి వారి దేవర కొలుపులలోకందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - లింగసముద్రం

పాఠశాల విద్య కమిషనర్, ఎస్ సి ఈ ఆర్ టి డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా నియమింపబడిన మండల విద్యా విషయక పర్యవేక్షకులు మైనంపాడు డైట్ సీనియర్ లెక్చరర్ విజయ కృష్ణ మండలంలోని వి ఆర్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిన్నపవని ప్రాథమిక పాఠశాల, అన్ని బోయినపల్లి పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా చిన్నపవనిస్కూల్ ను సందర్శించి, ఉపాధ్యాయుల హాజరు, హ్యాండ్ బుక్స్, అసెస్మెంట్ బుక్లెట్స్,పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఒక ఉపాధ్యాయుడు హాజరు, బోధన విషయాల పని తీరు పై తీవ్ర అసంతప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల నోట్స్, వర్క్ బుక్స్ పరిశీలించి 1,2 క్లాస్ విద్యార్థుల ఎఫ్ ఎల్ ఎన్ స్కిల్స్,3, 4,5 విద్యార్థుల టిఏఆర్ఎల్ కత్యములు పరిక్షించి మధ్యాహ్న భోజనం పథకంపై పై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. అన్నే బోయినపల్లి విజిట్ చేసి ఎఫ్ ఎల్ ఎన్ అమలుతీరును, విద్యార్థుల ప్రాథమిక భాషా మరియు గణిత సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం రుచి చేసి ప్రశంసించారు. హెచ్ఎం మరియు స్టాఫ్ సమన్వయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్నం విఆర్ కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయుల వివరాలు, ఫేషియల్ అటెండెన్స్,10 వ తరగతి విద్యార్థుల నోట్స్ తనికీ చేసి తగిన సలహాలు ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారులు శివకుమార్, కనపర్తి మాల్యాద్రి ఉన్నారు.

వెల్డింగ్ డిజైన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని ఇస్లాంపేట షాదీ ఖానాలో వెల్డింగ్ డిజైన్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. చిన్న చిన్న మెకానిక్ షాపులు, వెల్డింగ్ వర్క్‌లు, ఇతర చిన్న వ్యాపారాలు చేసుకునే వారందరికీ ఒకే ప్రాంతంలో వ్యాపారం చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఏర్పాటు చేయడానికి కషి చేస్తానని తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యల కారణంగా రోడ్లపై వ్యాపారం చేసే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున, వారి కోసం ప్రత్యేకంగా "ఆటోనగర్" పేరుతో ఒక కొత్త ప్రాంతాన్ని అభివద్ధి చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పట్టణంలోని ఆనందపురం గ్రామములో 1719 సర్వే నెంబరు భూభాగంలో సుమారు 100 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిని చిన్న వ్యాపారుల కోసం కేటాయించే దిశగాకలెక్టర్‌తో ఇప్పటికే చర్చించినట్లు ఎంఎల్ఎ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని వ్యాపారులందరికీ సౌకర్యవంతమైన ప్రదేశాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు.'ఒక్క చిన్న వ్యాపారి కూడా తన వల్ల నష్టపోకూడదు అన్న సంకల్పంతో పనిచేస్తున్నాను" అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో వెల్డింగ్ డిజైన్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ అబ్దుల్ గఫూర్, షేక్ చాంద్ బాషా, కమిటీ సభ్యులు మరియు అనేకమంది కార్మికులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.ల్ గఫూర్, షేక్ చాంద్ బాషా, కమిటీ సభ్యులు,సిఐటియు నాయకుడు ఎస్ఎ గౌస్ తోపాటు అనేకమంది కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

శిక్షణ పొందుతున్న మహిళా రైతులు

మహిళా రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కషి విజ్ఞాన కేంద్రం, అనంతపురంలోని దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ, పరీక్షణ సంస్థ సంయుక్తంగా మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం కందుకూరులో ప్రారంభించారు. వ్యవసాయ యంత్రాలపై అవగాహన, నడపడం, నిర్వహణ,పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవసాయ పిచికారి డ్రోన్లు, పవర్ వీడర్లు, నారు నాటే యంత్రాలు, విత్తనాలు విత్తే యంత్రాలు, వేరుశనగ కాయలు వలిచే యంత్రాలు (డికార్టిగేటర్), ఎరువులు విత్తనాలు చల్లుకొనె యంత్రాలు (బ్రాడ్కాస్టర్స్) మొదలగు యంత్రాలపై మహిళలకు శిక్షణ ఇచ్చి యంత్రాలను మహిళా రైతులచే నడిపించి వారికి వాటి వినియోగం, నిర్వహణ లో శిక్షణ ఇవ్వడం జరిగింది. రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో చిరుకూరపాడు, పందలపాడు, నరిశెట్టివారిపాలెం, నరసింగోలు,వెలిగండ్ల, కనిగిరి, పామూరు, సి ఎస్ పురం,గ్రామాల నుండి మహిళా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో కందుకూరు శాస్త్రవేత్త వివేక్ కామత్ , అనంతపురం నుండి వచ్చిన శిక్షణ అధికారులు వెంకట రమణ, వెంకటేశులు, భాస్కర్ లు , రిలయన్స్ ఫౌండేషన్, ప్రతినిధులు రాణి, శ్వేత, సునీల్, బాబూరావు, లు పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న మహిళా రైతులు వ్యవసాయ యంత్రాలపై మంచి శిక్షణ కార్యక్రమం నిర్వహించి స్వయంగా తమతో యంత్రాలను నడిపించి అవగాహన ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.

లింగసముద్రంలో కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - లింగసముద్రం : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకను లింగసముద్రం పంచాయతీ పరిధిలోని బలిజ పాలెం లో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అంగులూరి నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై కేక్ కట్ చేసి, పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను ప్రజలకు వివరించి వైసిపి పాలనకు చరమగీతం పాడామన్నారు. ముందుగా ఎంఎల్ఎకు జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు అంగులూరి నరసింహారావు,మండల అధ్యక్షుడు పూరిమిట్ల గురునాథం,గ్రామ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్,పార్టీ నాయకులు బింకం శేషయ్య, బింకం నాగేంద్ర,ఉమ్మడిశెట్టి నాగేశ్వరరావు, జంపాల శివ,కిలారి రమణయ్య గనకనపల్లి బాల నారాయణతో పాటు యువత భారీగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి- నెల్లూరు : ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో జిజిహెచ్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాసులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. జనసేన పార్టీ రిజినల్ కో-ఆర్డినేటర్ గుడ్లూరు నాగరత్నం , జిల్లా కార్యదర్శి షేక్ అలియా, నగర ప్రధాన కార్యదర్శి శనివారపు అజయ్ బాబు , నగర కార్యదర్శి సుమంత్ ఆముదాల , డివిజన్ ఇంచార్జులు చిత్తూరు రాము , కనగలూరు సురేష్ , శ్రీనివాసులు, శ్రీమంతుల కిషోర్ , చుక్కల భీమయ్య , సత్యేంద్ర , వీరమహిళలు హైమావతి , మల్లిక ఉన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మండలంలోని తోటపల్లి గూడూరు సెంటర్లో అభిమానులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీటు పంచారు. అభిమానులు ధోనిపర్తి పరమటయ్య,కోసూరు నారాయణ గౌడ్ లు మాట్లాడారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రియల్ హీరోగా ముందుకు సాగుతున్న వ్యక్తి డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ మండల అధ్యక్షులు మాధవరావు అన్నారు.పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం మండల అధ్యక్షులు మాధవరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గుత్తా శ్రీనివాసులు, ఎంవి శేషయ్య, భువనగిరి మురళీకష్ణ, కత్తి మహేష్, టిడిపి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి కలిగిరిలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గం పిఓసి కొట్టే వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు బద్దినేని శివ, కృష్ణశెట్టి దిలీప్ కుమార్ ,కోసూరి సురేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ముందుగా ఎస్ఐ ఉమాశంకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. 73 యూనిట్లు రక్తం సేకరించినట్లు నోవా బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్ బావిశెట్టి కిషోర్ తెలియజేశారు. కార్యక్రమంలో కోసూరి సునీల్, దాసరి గణేష్, బత్తల శ్రీనివాసులు, పొన్నం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఆత్మకూరు అర్బన్ : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమా రంగంలో అగ్రనటుడిగా రాజకీయాలలోకి వచ్చి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్నారని ఆత్మకూరు నియోజకవర్గం జనసేన ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాల యంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికులతో కలిసి భారీ కేకులు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఆత్మకూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో 150 మంది రోగులకు బెడ్ షీట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వెంకట సుబ్బానాయుడు, కుడుముల సుధాకర్ రెడ్డి, సంతోష్ నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన సందర్భంగా బోగోలు బజార్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం జనసేన మండల ప్రధాన కార్యదర్శి గంగపట్ల సురేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గంగపట్ల సురేష్, బోగోలు టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు మాట్లా డారు. మండల టిడిపి సీనియర్ నాయకులు ఫిలిప్, బోగిరి ప్రభాకర్, శ్యాంసుందర్, జనసేన మండల కార్యదర్శి కొమరి ప్రకాశ్, నియోజకవర్గ మత్స్యకార విభాగం అధ్యక్షుడు డాక్టర్ రవి, మండల కార్యదర్శి జక్కల వెంకటేష్, మును స్వామి, వినయ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : జనసేన అధినేత రాష్ట్ర డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల కేక్ కటింగ్ చేసి బాణా సంచి కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్వీట్లు పంచారు. జనసేన నాయకులు వసంత రాయుడు, చిన్నా జనసేన, కూటమి నాయకులు దండు అశోక్, తోడేటి నరేష్, వంశీ, పఠాన్, పద్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మంగళవారం జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేశారు. టౌన్ ఉపాధ్యక్షులు గాదంశెట్టి రవి, సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాలడుగు వెంకటేశ్వరరావు, కత్తుల శివ, చంటి, హరి, రాజేష్, బాబి, రజిని కుమార్, సయ్యద్ సాజిద్, జానీ, జిలాని, షమ్మీ, రమణయ్య, కళ్యాణ్, సురేష్ భాస్కర్ వీర మహిళలు గౌస్ మునిసా బేగం, జ్యోతి, రిహాన పాల్గొన్నారు.

ఎఎస్‌పేట : మండల కేంద్రంలో డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సందర్భంగా జనసేన నాయకులు ఎఎస్‌పేట దర్గాలో పూజలు చేయించారు. సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు చేసి తర్వాత బస్టాండ్ సెంటర్‌లో 55 కేజీ ల కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా మండల జనసేన సీనియర్ నాయకుడు షేక్ నజీర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించి 25 యూనిట్లు రక్తం సేకరించారు. ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చదలవాడ హరీష్, మండల అధ్యక్షుడు సయ్యద్ అక్బర్ బాషా ఉన్నారు.

ఆత్మకూరులో..

కలిగిరిలో..

ప్రజా సమస్యలు పరిష్కరించండి..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

నాయకులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.బుచ్చిరెడ్డిపాలెం పట్టణం 11వ వార్డులో మంగళవారం పర్యటించి ప్రతి ఇంటికీ తిరిగి వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానంగా గుడిపల్లి కాలువ సమస్యల వల్ల కొన్ని కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్‌తో, చైర్ పర్సన్‌తో మాట్లాడి 50 లక్షల రూపాయలతో ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. గుడిపల్లి కాలువ సమస్య ఎక్కడ నుంచి ఉందో అక్కడ నుంచి పనులను ప్రారంభించాలని అధికారులకు తెలిపారు. పట్టణంలో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కరించే దిశగా చూస్తామన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, 11వ వార్డు కౌన్సిలర్ రాచూరి సత్యనారాయణ, వైస్ చైర్మన్ లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్, కమిషనర్ డి బాలకృష్ణ, సిఐ శ్రీనివాసులు రెడ్డి, పుట్టా సుబ్ర హ్మణ్యం నాయుడు, ఎం వి శేషయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

అవినీతికి పాల్పడిన అధికారులను సస్పెండ్ చేయాలి : సోమిరెడ్డి

ప్రజాశక్తి-ముత్తుకూరు : మండల కేంద్రంలోని గత ప్రభుత్వ లే అవుట్ లలో అవినీతికి పాల్పడిన అధికారులను కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన బోడి స్వామి కండ్రిగ ప్రాంతంలోని జగనన్న లేఅవుట్ ను పరిశీలించారు. అధికారులు తప్పుడు నివేదికలు న్యాయస్థానానికి సమర్పించి మెజర్మెంట్ బుక్స్‌లో అవకతవలు చేశారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు. కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపించి అధికారులను శిక్షించాలని అదేవిధంగా కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పేదల సొమ్మును దోచుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గ అభ్యున్నతికే సిఐటియు పోరాటం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాట్లాడుతున్న టివివి ప్రసాద్

కార్మికవర్గం అభ్యున్నతి కోసమే సిఐటియు పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు టివివి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని జెజె పేట కమ్యూనిటీ హాల్లో సిఐటియు మండల మహాసభ సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా టివివి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నదని తెలిపారు. ఉద్యమ పోరాట సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమతో పాటు నెల్లూరు జిల్లా నేలటూరులోని విద్యుత్ కేంద్రాన్ని ప్రయివేటీకరించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిందని తెలిపారు. ఈ ప్రయత్నాలు వ్యతిరేకిస్తూ సిఐటియు అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించి ప్రభుత్వం తలవంచిందని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను సిఐటియు అడ్డుకుంటుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రంలోని కూటమి తెలుగుదేశం ప్రభుత్వం దాసోహమైందని కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి 10 గంటలు పని విధానాన్ని అమలు చేసేందుకు పూనుకున్నదని ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకించిందని తెలిపారు. అనంతరం నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల పాలిట శాపంగా మారిన మోటార్ వాహన చట్టం జిఓ నెంబర్ 21 రద్దు చేయాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని, స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఆటో కార్మికులకు ఎన్నికల హామీలలో భాగంగా వాహన మిత్ర రూ.15వేలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రైవేట్ కాంట్రాక్టర్లకు కింద బానిసలుగా మార్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించిందని, దీన్ని తిప్పికొట్టేందుకు సిఐటియు సమయత్తం అవుతుందని ఇందులో భాగంగా ఇందుకూరుపేట మండలం సిఐటియు మహాసభ వేదిక కానున్నదని వారు కార్మికులకు పిలుపునిచ్చారు.

నూతన కమిటీ ఎన్నిక : 18 మందితో సిఐటియు మండల నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షులుగా కిష్టయ్య, కార్యదర్శిగా ఎస్.కె చాంద్ బాషా ఎన్నికయ్యారు.

ఉదయగిరిని జిల్లా చేయాలని వినతి

ప్రజాశక్తి - ఉదయగిరి : వలసల నివారణ ఉపాధి మెట్టప్రాంతాల అభివృద్ధి చెందాలంటే చారిత్రిక నేపథ్యం కలిగిన ఉదయగిరిని జిల్లా చేయాలని డిప్యూటీ తహశీల్దార్ షాజియాకు జనసేన వినతిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటు కోసం జిల్లాల సరిహద్దుల మార్పుల కోసం మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించి పలు సూచనలు సలహాలు స్వీకరించడానికి మంగళవారం చివరి తేది అయిన సందర్భంగా జనసేన పార్టీ తరుపున ప్రాచీన చారిత్రిక ప్రదేశమైన ఉదయగిరిని జిల్లా చేయాలని తద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల జీవితాలు బాగుపడతాయన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ప్రముఖ వైద్యులు డాక్టర్ మంచికంటి రామస్వామి, ఆయన సతీమణి మంచిగంటి.లక్ష్మీరేఖ జ్ఞాపకార్థంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బుడగుంట గిరిజన కాలనీ, సర్వాయిపాలెం గిరిజన కాలనీలలోని గిరిజనులందరికీ అన్నదానం చేయడంతో పాటు 200 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత డాక్టర్ మంచికంటి రామస్వామి, ఆయన కుమారుడు, కోడలు మంచికంటి టి.వెంకట సౌరవ్ – రక్షణ, సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాదరావు, షేక్ ఖాదర్ భాషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు ప్రసాదరావు, ఖాదర్ భాషాలు మాట్లాడారు.

పౌష్టికాహారంతో వ్యాధులకు దూరం

ప్రజాశక్తి-కావలి : సమాజంలో సమతుల్యమైన ఆహారం తీసుకొని వ్యాధులకు దూరంగా ఆరోగ్యంగా జీవించాలని డాక్టర్ రామ్సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కావలి పట్టణంలోని తుఫాన్ నగర్ ఇందిరానగర్ సచివాలయం పరిధిలో అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. కావలి డివిజన్ లింగ నిర్ధారణ నిషేధ కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వై జర్ సుభాషిని అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమానికి స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు ఎ.జయంతి కుమారి, ఎం.ప్రభావతి, ఏ జీవమ్మా, సుజాత, మహిళా సంరక్షణ అధికారి పావని, తదితరులు పాల్గొన్నారు.

'ఎల్ఆర్ఎస్'పై సమీక్ష

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మంగళవారం ఎల్.ఆర్.ఎస్. (లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీము) 2025 స్కీముపై కావలి పురపాలక సంఘ కమీషనరు జి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సదరు కార్యక్రమానికి రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, టౌన్ ప్లానింగ్, గుంటూరు మధుకుమార్ స్కీముపై రియల్టర్లకు, ఎల్.బి.ఎస్.లకు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు.

పచ్చిరొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : సాగు భూమికి బలాన్ని ఇచ్చే పచ్చిరొట్ట ఎరువులైనజీలుగా 50 శాతం సబ్సిడీతో రైతులకు అందజేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు, మోడేగుంట గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సంబంధించిన అర్హత కలిగిన రైతులకు వారి ఖాతాల్లో నమోదు కాకపోతే రైతు సేవాకేంద్రాల్లో గ్రామ సహాయకులను సంప్రదించాలన్నారు.

డెంటల్ వైద్యంపై 50 శాతం రాయితీ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా స్థానిక డాక్టర్ జి.కొండారెడ్డి సూపర్ స్పెషాలిటీ డెంటల్ వైద్యశాల ఆధ్వర్యంలో 50శాతం రాయితీ కల్పిస్తున్నట్లు, డాక్టర్ దివ్యా రెడ్డి తెలిపారు. స్థానిక జర్నలిస్టు భవన్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పెన్షనర్లు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు డెంటల్, అన్ని రకాల ట్రీట్మెంట్ 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశం 3వ తేది నుండి 6 తేదీ వరకు ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డాక్టర్ మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రోడ్డు ప్రమాదంలో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వ్యక్తిని ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ ప్రమాదానికి సంబంధించి సేకరించిన మేరకు వివరాలిలా వున్నాయి. తోటపల్లిగూడూరు మండలం కోవెరపాలెం గ్రామానికి చెందిన రైతు గంగపట్నం భాస్కరయ్య అనే రైతు సోమవారం రాత్రి తన సొంత పనిపై కాకుపల్లికి స్కూటీపై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వరిగొండ– తోటపల్లిగూడూరు గ్రామాల మధ్య పొలాల నుండి ఉన్నట్టుండి గేదెలు రోడ్డుపైకి పరుగులు దిశాయి. భాస్కరయ్య నడుపుతున్న స్కూటీని గ గేదెలు బలంగా ఢీ కొట్టాయి. ఈ ప్రమాదంలో భాస్కరయ్య తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన భాస్కరయ్యను స్థానికులు హుటాహుటిన 108 వాహనంలో హస్పిటల్కు తరలించారు.

పాస్టర్ వాకాటి ఆంథోని మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : తోటపల్లిగూడూరు మండలం ఇస్క పాలెం గ్రామానికి చెందిన పాస్టర్ వాకాటి అంథోని (55) మృతి చెందారు. అంథోని గత కొంతకాలంగా హృద్రోగంతో బాధపడుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు అంథోనిని చికిత్స కోసం నెల్లూరులోని ఓ వైద్యశాలలో చేర్పించా రు. ఆయన ఆరోగ్యం మరింతగా క్షిణించడంతో మంగళవారం మృతిచెందారు.

సిఎస్ఆర్ నిధులతో ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-కోవూరు : పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదని, ప్రతిభ కలిగిన ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని ప్రిన్సిపల్ ఎస్ఎ సికిందర్ భావించారు. ఆయన చొరవతో కోవూరు టిఎన్సి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థుల సహాయార్థం క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ సంస్థ ముందుకు వచ్చింది. సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాంసిబిలిటీ(సిఎస్ఆర్)లో భాగంగా విద్యార్థుల ప్రోత్సాహకానికి సహాయం చేయడానికి ముందుకొచ్చింది. ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ ఎస్ కె ఫిరోజ్, బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ సికిందర్ మాట్లాడుతూ, "మన కళాశాలలో చదువుతున్న విద్యార్థులలో చాలా మంది పేదరికం కారణంగా తమ కలలను నెరవేర్చుకోలేకపోతున్నారు. కళాశాల అధ్యాపకులు డా.ఎం . శ్రీనివాసులు, జి.ప్రభాకర్ తదితరులు మాట్లాడారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులివ్వాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

మాట్లాడుతున్న తుళ్లూరు గోపాల్

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కౌలు రైతుల మండల సభ అనంతసాగరం అతిథి గృహం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేసే రైతులలో 60 శాతం మంది కౌలు రైతులే అని అన్నారు. ఎరువుల రేట్లు, వ్యవసాయ ఖర్చుల రేట్లు పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు రేటు తగ్గిపోవడం వల్ల కౌలు రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అమలు చేయాలన్నారు. మండలంలో అధికారులు కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఎరువులు, పురుగు మందులు పంపిణీ చేయాలన్నారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నిలబడి పోరాటం చేయాలన్నారు. అనంతరం మండలంలో నూతన కౌలు రైతుసంఘం మండల కమిటీ 9 మందితో ఏర్పాటు చేశారు. కౌలు రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా బిచ్చు కొండయ్య, ముడిమి రాజయ్యలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంట లక్ష్మీపతి, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం మండల నాయకులు ఉప్పలపాడు మస్తాన్, రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్.కె.సత్తార్, కౌలు రైతులు పాల్గొన్నారు.

విద్యా పర్యటనకు వ్యవసాయ విద్యార్థులు

ప్రజాశక్తి - ఉదయగిరి

మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాల మూడవ సంవత్సరం, పూర్తిచేసిన వ్యవసాయ విద్యార్థులు విద్యా పర్యటనకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 106మంది వ్యవసాయ విద్యార్థులతో పాటు తమ సిబ్బంది ముగ్గురు అధ్యాపకులు 8 రోజులపాటు ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 7 వరకు విద్యా పర్యటనకు వెళుతున్నారన్నారు. మొదటి రోజు బెంగళూరులో ప్రారంభమై మైసూర్ ఊటీ మేటుపాలెం కోయంబత్తూర్ త్రిసూర్ మున్నార్ త్రివేండ్రం కన్యాకుమారిలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వివిధ పరిశోధన కేంద్రాలను పరిశీలన కృషి విజ్ఞాన కేంద్రాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘం, ప్రగతి యుక్త కేంద్రం పరిశోధన సంస్థలకు, ఉద్యాన కళాశాల లకు విద్యార్థులు నేరుగా సుసంపన్నమైన అనుభవాన్ని అందించడానికి, విద్యా పర్యటనను ప్రతియేటా నిర్వహిస్తామని, అలాగే కొన్ని ముఖ్యమైన పరిశ్రమలను, పరిశోధన సంస్థలను సందర్శించడం ద్వారా రిఫ్రెష్, అద్భుతమైన అభ్యాస అనుభవాన్ని, ఉపాధికైన జ్ఞానాన్ని పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ జి కృష్ణారెడ్డి కళాశాల ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ మాధవి డాక్టర్ సురేష్ రావు డాక్టర్ రమేష్, డాక్టర్ కిషన్ తేజ, డాక్టర్ రాజేశ్వరి, ఫిజికల్ డైరెక్టర్ రమణ, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయకుమారి సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-కావలి

వైద్య వృత్తిలో విజయకుమారి సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆమె ఉద్యోగ విరమణ సందర్భంగా పలువురు వక్తలు కొనియాడారు. 37 సంవత్సరాల ఆమె సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లను అధిగమించి తాను పనిచేసిన ప్రతి ప్రాంతంలో తోటి సిబ్బందిని ఎప్పటికప్పుడు పరిస్థితులను బట్టి అప్రమత్తం చేస్తూ పేరుకు తగ్గట్టుగానే విజయ కుమారి విజయాలు సాధించినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా కరోనా విపత్కర సమయంలో ఆమె అందించిన సేవలను తోటి అధికారులు, సిబ్బంది ఎంతగానో కొనియాడారు.

వైద్య వృత్తిలో విజయ కుమారి ప్రస్థానం

1988వ సంవత్సరంలో నెల్లూరు జిల్లా జలదంకిలో ఎఎన్ఎంగా వైద్య శాఖలో బాధ్యతలు స్వీకరించిన విజయ కుమారి 22 ఏళ్ల సుదీర్ఘకాలం పాటు అదే ప్రాంతంలో విధులు నిర్వర్తించారు. 2010వ సంవత్సరంలో హెల్త్ సూపర్వైజర్గా ఉద్యోగోన్నతి పై ఉమ్మడి ప్రకాశంలోని లింగసముద్రం మండలంలో సేవలు అందిస్తూ పిహెచ్ సేవలందించారు. 2019లో కొండబి మండలం పెట్లూరులో పిహెచ్ఎన్గా చేరారు. అనంతరం 2023 ఆగస్టులో 143 జిఒలో భాగంగా సర్వాయపాలెం పిహెచ్సిలో డిడిప్యూటేషన్ బాధ్యతలు స్వీకరించి అందరి మన్ననలు పొందారు. చివరగా 2024 సెప్టెంబర్లో ప్రమోషన్పై విశ్వాస జిల్లా కొలమనసపల్లి పిహెచ్సిలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ గావించారు. అయితే విజయ కుమారి పనిచేసిన ప్రతి ప్రాంతంలో వృత్తిపై ప్రేమగా భావించి ఆమె అందించిన సేవలను ప్రతిఒక్కరూ ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు.

కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-సంగం : మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహవీల్దార్ సోమ్లా నాయక్కు టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమయ్యాయని మద్దతు ధరలకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకపోతే రైతులు నష్టపోతారని తెలిపారు.

ఎంఎల్ఎపై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కావలి ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన సమాధానం ఇవ్వాల్సి ఉంటుందని టిడిపి నాయకులు దేవరకొండ శ్రీనివాసరావు హెచ్చరించారు. ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైసిపి నాయకులు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. వర్ధంతి రోజు మరణించిన నేత చేసిన సేవలను గుర్తు చేసుకోవచ్చని, కానీ రాజకీయ రంగంలో వింత వేషధారణలు చేస్తూ కావలి ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డి పేరు ప్రస్తావించడం వైసిపి నాయకుల అవివేకం అంటున్నారని. వారికి ఎంఎల్ఎ కలలో కూడా పేరు తలచే స్థాయిలో మాట్లాడలేకపోవడం విచిత్రమన్నారు. ప్రస్తుత ఆంజనేయులు లెక్చరర్గా పాఠాలు చెబుతున్నారని, కానీ నీతులు చెప్పే ముందు నువ్వు మాజీ కౌన్సిలర్ అనిగిరప్పుడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కొత్తగా నిర్వచించకండి అంటూ విమర్శించారు. ప్రతి ఒక్కరికీ మాట్లాడే స్వేచ్ఛ ఉంది, కానీ అది ఇతరులను అవమానించేలా ఉండకూడదని ఎద్దేవా చేశారు. ప్రతాప్రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు జరిగాయని, అప్పట్లో నోరు మెదపని మీరంతా ఇప్పుడు ఎందుకు బిగ్గరగా మాట్లాడుతున్నారు అని ప్రశ్నించారు. దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య, ఐజిసి పెట్రోల్ బంక్ సంఘటన, మహేష్పై దాడి వంటి అన్యాయాలపై వైసిపి నేతలు అప్పట్లో మౌనంగా ఉన్నారని, ఇప్పుడు మాత్రం రాజకీయ లబ్ధి కోసం కావలి ఎంఎల్ఎ పేరుని లాగుతున్నారని ఆరోపించారు. కేసులకు భయపడి పారిపోయిన వ్యక్తి ప్రతాప్ రెడ్డి అని, ఇప్పుడు నీతి నిజాయితీ గురించి ఉపన్యాసాలు ఇవ్వడానికి అర్హత లేదన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే అయినా, ప్రయివేటు ఆస్తుల మీద ఆధిపత్యం చేసిన విషయం ప్రజలకు తెలిసిందేనన్నారు. చిరంజీవి రాజకీయ భిక్ష పెట్టకపోతే ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి రాజకీయాల్లో ఉండేవాడు కాదని వ్యాఖ్యానించారు. టిడిపి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో రాజకీయ దాడులు మరింత ముదురుతున్నాయని వైసిపి నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసిపి నేతలు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హతే లేదని ఆయన వ్యాఖ్యానించారు. క్రిష్ణారెడ్డి మీద అవాస్తవ ప్రచారం చేయడం వైసిపి అలవాటైంది. గత ఐదు సంవత్సరాల్లో మాల, మాదిగ వర్గాలకు వైసిపి ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. ఎస్సి వర్గాలపై అన్యాయం జరుగుతుంటే, వైసిపి నాయకులు కులం పేరుతో మాత్రమే రాజకీయాలు చేస్తున్నారు. అభివృద్ధి గురించి మాట్లాడటానికి వారికే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. అలాగే, కావలి మాజీ ఎంఎల్ఎ ప్రతాప్రెడ్డి చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హెచ్చరించారు. సమావేశంలో టిడిపి ముఖ్య నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, దావులూరు దేవకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, తడితరులు పాల్గొన్నారు.

విజయశ్రీ బ్లడ్ బ్యాంక్లో రక్తదానం

ప్రజాశక్తి-నెల్లూరు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం నెల్లూరులోని విజయశ్రీ బ్లడ్ బ్యాంక్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. జనసేన డాక్టర్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కత్తి తిరుమల, ఎస్ఆర్ జనసేన నాయకుడు పెద్ది శెట్టి కిరణ్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 100 మందికి పైగా జనసైనికులు రక్తదానం చేశారు. రక్తదానం అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో గునసాని శ్రీనివాసులు, నవీన్, సందీప్ రవీంద్ర, రాజారెడ్డి, సనత్, భార్గవ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని పెద్దూర్ తెల్ల కులాలకు చెందిన యూనిట్లు ఆధార్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దూర్ తెల్ల కులాల వారు ఆధార్ చేర్పులు మార్పులను చేసుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక అవకాశాన్ని కల్పించిందని 3న ముంగమూరు, కోవూరుపల్లి అల్లిమడుగు, 4న విశ్వనాథరావు పేట 1,2, చెన్నూరు బావి, 5న బిట్రగుంట, ఎస్వీ పాలెం, 6న జువ్వలదిన్నె, సి.ఆర్.పాలెంలో ఆధార్ నమోదు కార్యక్రమాలు గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తామన్నారు.

పలుచోట్ల వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తన సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెల్లో వైఎస్ఆర్ జగన్ ముద్ర వేశారని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య అన్నారు. ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో మహానేత, దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ కాంప్లెక్స్ ఆవరణంలోని డాక్టర్ వై.ఎస్.ఆర్. విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ విభాగ జనరల్ సెక్రటరీ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సిసెల్ సెక్రటరీ కొండా వెంకటేశ్వర్లు, యువ నాయకుడు నోటి వినయ్ కుమార్ రెడ్డి, వైసిపి యూత్ ప్రెసిడెంట్ నాగ సుబ్రమణ్యం రెడ్డి, తొడేటి మణి, చిల్లూరు వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులు రెడ్డి, వాసిపల్లి లక్ష్మీరెడ్డి, బంక వెంకటేశ్వర్లు రెడ్డి, జమ్రు, కోర్సిపాటి వెంకట రామిరెడ్డి, ఆంద్రా సుబ్బారెడ్డి, తోడేటి అశోక్, ఖజావళి, మీరా మొహిద్దీన్, కృపాకర్, మహిళా నాయకులు కల్పన, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బోగోలు వైసిపి కార్యాలయంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి మండల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బోగోలు కూడలిలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల శ్రీను, పర్రి అంకుల్ అయ్యా, రమణయ్య, ఎంపిటిసి సభ్యులు ఎకె సుందర్ రాజ్, నియోజకవర్గ ఎస్సిసెల్ నాయకులు కళ్యాణ్, తోటపల్లి సాగర్, రమేష్ రెడ్డి, నాయబ్ రసూల్, కుందుర్తి శ్రీనివాసులు, వరుణ్, ప్రసాద్, శ్రీనివాసులు, చిన్ని, మల్లారెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలోని వెలుపాడు ధర్మవరం బాడిగుడిపాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను వైసిపి మండల కన్వీనర్ వెలినేని మహేష్నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు ఆత్మకూరు గిరినాయుడు, ఎల్.వి ప్రసాద్, బొడ్డు భాస్కర్ రెడ్డి, వట్టికాళ్ల రవి, పందిళ్ళవెంకట రమణయ్య, వైసిపి నాయకులు బత్తల జయరామయ్య, చలమల శ్రీనివాసులు రెడ్డి, భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, మద్దెల దయాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. మొదటగా మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వైసిపి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ కేడర్ అంతా నివాళులర్పించారు. వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చిన్నపుల్లయ్య, గంధం ప్రసన్నాం జనేయులు, పందిటి కామరాజు, నెల్లూరు వెంకటేశ్వర రెడ్డి, కనపర్తి రాజశేఖర్, చెన్ను ప్రసాదరెడ్డి, పరుసు మాల్యాద్రి, గుర్రం వెంకటేశ్వర్లు, వింతా ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్రెడ్డి వర్ధంతి సందర్భంగా స్థానిక ట్యాంక్ బండ్ వైఎస్ఆర్ సర్కిల్లో మంగళవారం నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి 8 మండల కన్వీనర్లు ఎంపిపిలు ఎంపిటిసి సర్పంచులు నాయకులు కార్యకర్తలతో ఘనంగా నిర్వహించారు. వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి, జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు, సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, గౌస్ మొద్దీన్, మాజీ ఎఎంసి చైర్మన్ ఆలీ అహ్మద్, వైసిపి మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్, మైనార్టీ జన విజ్ఞాన వేదిక నాయకులు దస్తగిరి అహ్మద్, మాజీ కోఆప్షన్ షంషేర్, ఎపి ఎంఆర్పిఎస్ నాయకులు నల్లిపోగు ప్రసాద్, 8 మండలాల కన్వీనర్లు జెడ్పిటిసిలు, సర్పంచులు, నాయకులు రమణ, పెంచలయ్య, సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. చినమాచనూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ మండలాధ్యక్షులు చెన్ను వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మండలాధ్యక్షులు శ్రీనివాసులు నాయుడు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ పాలనలో రాష్ట్రం అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్గా వర్ధిల్లిందన్నారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో నాయకులు భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యాక్టివిటీ కార్యదర్శి చిట్టెం శ్రీనివాసులు, నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షులు చెవుల శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి, బద్దెల సుధాకర్ రెడ్డి, గరీబ్ మర్రిపాడు నాయకులు పెద్ద నరసింహులు, సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పలు గ్రామాలలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విరువూరు గ్రామంలో వైసిపి యువ నాయకులు మారంరెడ్డి అశోక రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో దోనపాటి ఫకీర్ రెడ్డి, హజరత్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : మండల కేంద్రమైన వింజమూరు పాత బస్టాండ్ సెంటర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. జెడ్పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ శ్రీనివాస రెడ్డి, మద్దూరి బాబు, ఘనపూర్ రమేష్ రెడ్డి, వైసిపి పబ్లిక్ సిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు ఎం విజయ కుమార్ రెడ్డి, రొడ్డ కొండయ్య, ఎల్లాల శ్రీనివాసులు, డిఎంకిరెడ్డి, సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, శీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం లింగసముద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల వైసిపి అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కోటయ్య సమాధి వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, వైసిపి జిల్లా ట్రెజరీ సెక్రటరీ నెంబరు పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం టియుసి అధ్యక్షులు మల్లే వేణు,ఎంపీటీసీ దగ్గ వెంకటేశ్వర్లు, సర్పంచ్లు డబ్బుగొట్టు మల్లికార్జున, వంటేల శ్రీనివాసులు, గంగపాలెం సర్పంచ్ పేలపల్లి మహేష్, మాజీ సర్పంచ్ లు చీమల శ్రీను,మాచేపల్లి మాల్యాద్రి, మండల యువజన నాయకుడు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు కొండ్రెడ్డి మాల్యాద్రి రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండల కేంద్రమైన వలేటివారిపాలెం వైసిపి కార్యాలయంలో వైఎస్ఆర్ 16వ వర్ధంతి వేడుకలు మండల వైసీపీ కన్వీనర్ అనుమూల లక్ష్మీనరసింహం అధ్యక్షతన మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరయ్యారు. వైసిపి మండల కన్వీనర్ అనుమూల లక్ష్మీ నరసింహ వైసిపి నాయకులు గుత్తా గోపి నాగిరెడ్డి శివరామిరెడ్డి పొట్టేళ్ల కృష్ణయ్య కాకు వెంకటస్వామి నల్లమోతు చంద్రమౌళి చౌడబోయిన యానాది సెన్ని బోయిన ఓబుల కొండయ్య డేగ వెంకటేశ్వర్లు ఇరపని అంజయ్య కట్ట హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు : మండల పరిధిలోని వాడవాడలలో వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఉలవపాడులోని బస్టాండ్ సెంటర్లో, కరేడు బస్టాండ్ సెంటర్లో వైఎస్ఆర్ విగ్రహారానికి పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఉలవపాడు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. వైసిపి మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రటరీ వెలిజర్ల ధనకోటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు నవీన్, నియోజకవర్గ పెన్షన్ విభాగ అధ్యక్షులు మర్లపాటి ఆదాం, మాజీ జెడ్పిటిసి కోటు కోటిలింగం, వెలిచెర్ల చంద్రశేఖర్, కరేడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి గ్రామకన్వీనర్ సీతారామరెడ్డి పాల్గొన్నారు.

పజాశక్తి-కందుకూరు : వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి వేడుకలు గ్రామ గ్రామాన జరిగాయి. వైసిపి కందుకూరు నియోజకవర్గ ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మండలాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొని డాక్టర్ వైఎస్ఆర్ దివ్య స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. కందుకూరు పట్టణము మండలం అధ్యక్షులు షేక్ రఫీ ,ఈదర రమేషే, వలేటి వారి పాలెం మండల అధ్యక్షులు అనుమోల లక్ష్మీనరసింహ ,లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర్ రెడ్డి,గుడ్లూరు మండల అధ్యక్షులు కాపులురి కష్ణ, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు తదితరులు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

ప్రజాశక్తి - ఉదయగిరి : మెట్టప్రాంత రైతాంగం కోసం రైతు భరోసా కేంద్రంలో యూరియాను, రసాయనిక ఎరువులను అందుబాటులో ఉంచాలని ఎపి రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బండగానిపల్లి పంచాయతీ బిజ్జంపల్లి గ్రామంలో గ్రామ రైతులు ప్రజలతో ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండిస్తున్న పంటలకు కూటమి ప్రభుత్వం రైతులకు అందుబాటులో లేని యూరియాను అవసరమైన రసాయనిక ఎరువులను రైతు భరోసా కేంద్రాల ద్వారా గ్రామ రైతులకు అందించాలన్నారు. లేనిపక్షంలో ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులను చైతన్య వంతులను చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పంచాయతీ రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అసెంబ్లీ స్పీకర్ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-కావలి : లక్ష మంది వికలాంగులు దొంగ పింఛన్లు తీసుకుంటున్నారంటూ వారిని కించపరుస్తూ స్పీకర్ మాట్లాడటం దారుణమని ఆయన తన మాటలను వెనక్కు తీసుకుని వికలాంగులకు క్షమాపణ చెప్పాలని మహిళా సామాజిక కార్యకర్త సి.శారద డిమాండ్ చేశారు. ఆమె మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా, మాకవరం మండలంలో జరిగిన కార్యక్రమంలో సాక్షాత్తూ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాష్ట్రంలో "లక్షమంది దివ్యాంగులు" అన్ని అవయవాలున్నా.. డబ్బులిచ్చి తెచ్చుకున్న దొంగ సర్టిఫికెట్లతో నెలకు రూ.6వేలు పింఛన్ నగదు పొందుతూ ఏడాదికి రు.720 కోట్లు తినేస్తున్నారని అనడం దారుణమన్నారు.

In The Court of The III rd Addl. District Judge : Nellore

O.S.No. 167 / 2008

Ponnaluru Venkata Ramana Reddy - Plaintiff

Vs

1. Bogala Gangadhar Reddy and 5 others - Defendants

Notice to Vth Defendant

Perneti Sundarsanama,
W/o Late **Perneti Gopal Reddy,**
C/o Ravindra Reddy, Flat No.404-A,
5th Floor, Sai Ashraya Homes, 27-4-242,
Opp.Saibaba Temple, Nellore City.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే15-9-2025ది** కి వాయిదా అయివున్నది. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామ ప్రభాకర్ రావు, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

కావలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A.No. 57/2024
E.P.No. 1/2023
N.O.S.No. 311/1993

between:
ఇందుపూరు వెంకట రమణారెడ్డి, S/o వెంకా రెడ్డి,
కోవూరుపల్లి గ్రామం. బోగోలు మండలం
– పిటిషనర్ / 3rd Party

Vs

సిద్ధారెడ్డి రమణా రెడ్డి
వగైరాలు – రెస్పాండెంట్స్ /DHRs

To,
R3) **సిద్ధారెడ్డి వెంకట రమణారెడ్డి,S/o కృష్ణ ప్రసాద్ రెడ్డి,**
C/o S.నాగప్రసూన, D.No. 12- B.S.R. nagar, Balkampet Road, Hyderabad.500038.
R4) **సిద్ధారెడ్డి నిత్య, W/o విజయకుమార్,**
C/o S.మొగలయ్య, D.No.10 - 4 - 100, 3rd క్రాస్ స్ట్రీట్, చంద్రమౌళి నగర్, A.K. నగర్. నెల్లూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. అనువారికి,

ఈ నంబర్న పిటిషనర్ 3rd Party మీపై Claim petition దాఖలు చేసి ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే.10-09-2025ది**కి ఉండివున్నది. కనుక ఆరోజున మీకుగల ఆక్షేపణలను **ఉదయం గం॥ 10-30 ని॥లకు** పై కోర్టులో హాజరై, తెలుపుకోవలిసినది. లేని యెడల మీ పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించ బడునని యిందు వల్ల తెలియజేయడమైనది.

వాయిదా :10-09-2025
B/O.

ఇట్లు,
చింతాల వెంకటరావు,
పిటిషనర్ తరుపు అడ్వకేట్. కావలి.

నెల్లూరు జిల్లా జడ్జి వారి కోర్టులో

E.P.No.779/2022
O.S.No.53/2016

నల్లపురెడ్డి నరసింహా రెడ్డి – డిక్రీహోల్డర్ / వాది

Vs

ఎద్దుల జయలక్ష్మమ్మ, భర్త లేట్ వెంకట సుబ్బారెడ్డి,
జంగాల కండ్రిగ గ్రామం, ముత్తుకూరు మండలం,
ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
– జడ్జిమెంట్ డెటార్ / ప్రతివాది

పై నంబరున డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తము ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే19-09-2025ది** నాడు పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోగా బహిరంగ వేలము వేయుదురు. కావున ఆసక్తి కలవారు సదరు తేదీనాడు కోర్టు జరుగు సమయంలో వేలం పాల్గొనవచ్చు.

వేలం వేయు ఆస్తి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, ముత్తుకూరు సబ్ రిజిస్ట్రేషన్, ముత్తుకూరు మండలం, జంగాల కండ్రిగ గ్రామం, పిడతపోలూరు పంచాయితీ ఏరియా – జంగాల కండ్రిగ మెట్ట భూమి.

ఐటమ్ నెం.1: పట్టా నెం.211, సర్వే నెం.357, విస్తీర్ణం. Ac.0-97 out of Ac. 06-76 ఇందుకు **హద్దులు : తూర్పు:** యాకసిరి సుబ్బరామిరెడ్డి అదే సర్వే నెంబరు భూమి, **దక్షిణం:** కృష్ణపట్నం నది కాలువ, **పడమర :** ఎద్దుల జయలక్ష్మమ్మ అదే సర్వే నెంబరు భూమి, **ఉత్తరం :** ఎద్దుల జయలక్ష్మమ్మ భూమి, వాకాటి ప్రభాకర్ రెడ్డి భూమి.

DHR. విలువ : **రూ.40,00,000/-**
మార్కెట్ విలువ : **రూ.50,00,000/-**
అమీనా విలువ : **రూ.58,20,000/-**

ఐటమ్ నెం.2: పట్టా నెం.211, సర్వే నెం.357, విస్తీర్ణం. Ac.0-03 out of Ac. 06-76 ఇందుకు **హద్దులు : తూర్పు:** యాకసిరి సుబ్బరామిరెడ్డి అదే సర్వే నెంబరు భూమి, **దక్షిణం:** ఐటెం నెం.1 భూమి, **పడమర :** వాకాటి ప్రభాకర్ రెడ్డి భూమి మరియు **ఉత్తరం :** పోరంబోకు డొంక.

DHR. విలువ : **రూ. 90,000/-**
మార్కెట్ విలువ : **రూ. 50,000/-**
అమీనా విలువ : **రూ. 1,80,000/-**

ఇట్లు
కె.రఘునాథరెడ్డి, అడ్వకేటు,
4వ మెయిన్, రామమూర్తి నగర్, నెల్లూరు – 524003.
సెల్: **99636 52426**